జిల్లాలో సాయంత్రం 4వరకే పోలింగ్

- ఈ నెల 10వరకు నామినేషన్లు
- కలెక్టర్ ప్రియాంక ఆల

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో 1,095 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఉదయం 11 నుంచి సాయంత్రం 3గంటల వరకు మాత్రమే సమయం కేటాయించామన్నారు. 5వ తేదీన ఆదివారం నామినేషన్లు వేసేందుకు అవకాశం లేదని, కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో, అశ్వారావుపేట నియోజకవర్గానికి అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయంలో, ఇల్లెందు నియోజకవర్గానికి ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయంలో, పినపాక నియోజకవర్గానికి మణుగూరు తహసీల్దార్ కార్యాలయం, భద్రాచలం నియోజకవర్గానికి భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారని పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వందమీటర్ల దూరం వరకు ఎవరికి అనుమతి లేదని, నామినేషన్ వేసేందుకు ఐదుగురికి అలాగే మూడు వాహనాలకు మాత్రమే అనుమతిస్తారన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం రూ.40 లక్షల వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 13వ తేదీన పరిశీలన, తుదిజాబితా 15వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 9,45,094 మంది ఉన్నారని, వారిలో 4,61,315 మంది పురుషులు, 4,83,741 మంది మహిళలు, 38 మంది ట్రాన్స్‌జెండర్లు, 43 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు, 731 మంది సర్వీస్ ఓటర్లు, 14,930 మంది దివ్యాంగులు, 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువ ఓటర్లు 22,096 మంది, 80 సంవత్సరాలు పైబడిన వారు 13,082 మంది ఉన్నారన్నారు. ఎస్పీ వినీత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు రూ.2,54,,61,291 నగదు, 32,417 లీటర్ల మద్యం, 2,059 కిలోల డ్రగ్స్, 2,635 గ్రాముల వెండి, ఫ్రీ బీస్ సీజెడ్ ఐటమ్స్ 5,534 మొత్తం రూ.4,81,70,963 విలువగలవి సీజ్ చేసినట్లు చెప్పారు. సీజ్ చేసిన వారిలో 92 కేసులకు సంబంధించి రూ.191.15 లక్షలు విడుదల చేశామన్నారు. సమావేశంలో వారితోపాటు డీపీఆర్‌వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం

కాంట్రాక్టు కార్మికులతో ముచ్చటించిన వద్దిరాజు

కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

రామవరం, నవంబర్ 3 : మనసున్న మహారాజు సీఎం కేసీఆర్ అని, సంక్షేమరాజ్యం రావాలంటే అది కేసీఆర్‌తోనే సాధ్యమని, సంక్షేమ ఫలాలను అందిస్తున్న మహనీయుడు కేసీఆర్ అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. టీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆ కానుకను మీరిస్తే మీకు ముఖ్యమంత్రి ద్వారా మీకు రావాల్సిన హక్కులను ఇప్పించేందుకు కృషిచేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సమస్యలను తీర్చిన మహనీయుడు అని, మీ సమస్యను కూడా త్వరలోనే ఒక పరిష్కారమార్గం దొరుకుతుందని, కేసీఆర్‌ను నమ్ముకుంటే మీ డిమాండ్లను పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. మీరు వనమాను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నేను కూడా మీ అంశంపై ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్, గూడెల్లి యాకయ్య, మోరె భాస్కర్, లగడపాటి రాజగోపాల్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రాసపల్లి రాజేంద్రప్రసాద్, సర్పంచ్ రాందాస్, సంకుబాపన అనుదీప్ పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు సన్మానం

మెడికల్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

పాల్వంచ, నవంబర్ 3 : మండల పరిధిలోని శేఖరంబంజర పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 12 సంవత్సరాలుగా మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న నామా బుచ్చయ్య పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం బుచ్చయ్యను సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ కృష్ణకుమారి, సీహెచ్‌వో రామకృష్ణ, సోమ్లానాయక్, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

5న కొత్తగూడెంలో ట్రాఫిక్ ఆంక్షలు

'ప్రజా ఆశీర్వాద సభ' నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

వాహనదారులు సహకరించాలి : డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైం, నవంబర్ 3 : ముఖ్యమంత్రి సభ జరిగే రోజున భద్రత దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల మళ్లింపునకు పలు మార్గాలను సూచించినట్లు కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ నెల 5వ తేదీన కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరుగనున్న 'ప్రజా ఆశీర్వాద సభ'కు సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా భద్రతా కారణాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4గంటల వరకు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్నారు. భద్రాచలం నుంచి ఖమ్మం వైపు వెళ్లే వాహనాలకు కొత్తగూడెం పట్టణంలోకి మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అనుమతి లేదన్నారు. భద్రాచలం నుంచి పాల్వంచ, ఇల్లెందు క్రాస్‌రోడ్డు, టేకులపల్లి మీదుగా ఈ వాహనాలు వెళ్లాలని సూచించారు. భద్రాచలం నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు పాల్వంచ దమ్మపేట క్రాస్‌రోడ్డు నుంచి మాదారం, అన్నపురెడ్డిపల్లి ద్వారా ఎర్రగుంట చేరుకుని విజయవాడ రోడ్డులో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు ఈ నిబంధనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ కోరారు.

ఇన్విజిలేటర్లుగా డిగ్రీ కళాశాల విద్యార్థులు

ఇన్విజిలేటర్‌గా డిగ్రీ కళాశాల విద్యార్థి

పాల్వంచ రూరల్, నవంబర్ 3 : దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భారత ప్రభుత్వం 3, 6, 9వ తరగతులకు సంబంధించి స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహిస్తున్నది. దీనికి సంబంధించిన సర్వే పరీక్ష పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షకు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 23మంది ఫీల్డ్ ఇన్విజిలేటర్లుగా పాల్గొన్నారు. వీరిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై చిన్నప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ పూర్ణచందర్‌రావు అభినందించారు.

మద్యం అక్రమ అమ్మకాలపై ఫిర్యాదులు చేయండి

జిల్లా ఆబ్కారి అధికారి జానయ్య

కొత్తగూడెం క్రైం, నవంబర్ 3 : మద్యం అక్రమ విక్రయాలు, బెల్టుషాపుల ద్వారా ఇబ్బందులు ఉంటే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఆబ్కారి అధికారి జానయ్య అన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నిబంధనలు మరింత కఠినతరం చేయనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్‌శాఖకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా జిల్లా ఆబ్కారి అధికారి కార్యాలయం 08744-242464 నెంబరుకి కాల్ చేసి ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఆబ్కారి కమిషనర్ కార్యాలయం ద్వారా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్ టోల్ ఫ్రీ 18004252523 నెంబర్‌ని సంప్రదించవచ్చని తెలిపారు. మద్యం బాటిల్ వాస్తవికతను 'వెరిట్ యాప్'ను వాడి ధ్రువీకరించవచ్చని తెలిపారు. ఎక్కడైనా బెల్టుషాపుల నిర్వహణ ద్వారా ప్రజాసౌకర్యాలకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

కొత్తగూడెంలో బెల్టుషాపు సీజ్

అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టుషాపులపై కొత్తగూడెం ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడి చేశారు. కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ జయశ్రీ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించారు. బాబూక్యాంపులో బెల్టుషాపు నిర్వహిస్తున్న పల్లెపు రాజుపై కేసు నమోదు చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

ఫొటోగ్రాఫర్స్ మండల కమిటీ ఎన్నిక

జూలూరుపాడు, నవంబర్ 3 : మండల కేంద్రంలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్‌లో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలను ఆ సంఘం జిల్లా నాయకులు శుక్రవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా అనమల భద్రయ్య, బోగా సతీష్ తలపడగా భద్రయ్య 9 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు శిరీష

బూర్గంపహాడ్, నవంబర్ 3: నకిరిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని భూక్యా శిరీష ఇటీవల ఖమ్మంలో జరిగిన అండర్-14 కబడ్డీ పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని హెచ్ఎం విజయకాంతారావు శుక్రవారం తెలిపారు. ఆమె త్వరలో జనగాం జిల్లా పాలకుర్తిలో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటుందన్నారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

BUSINESS OFFER

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.

NT-320324-All

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించదమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.